# శీనన్న మాటే శిరోధార్యం



## రాష్ట్ర రాజకీయాల్లో ఆయనొక సంచలనం

### మంత్రి పొంగులేటి మాకు శ్రీరామ రక్ష

### ఏ పదవి ఇచ్చినా పవిత్రంగా స్వీకరిస్తా..

### కష్టాలు పంచుకున్నాం, సంతోషం పంచుకున్నాం..

### 'కెరటం న్యూస్' ప్రత్యేక ఇంటర్వ్యూలో కొణిజర్ల ఎంపీపీ గోసు మధు..





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శీనన్న మాటే నాకు శిరోధార్యం.. మంత్రి పొంగులేటి అండ మాకు శ్రీరామ రక్ష.. ఆయన నాపై నమ్మకం ఉంచి భవిష్యత్తులో ఏ పదవి ఇచ్చినా పవిత్రంగా స్వీకరిస్తా.. శ్రీనివాసరెడ్డి గారి కష్టాలు పంచుకున్నాం, సంతో షం పంచుకున్నాం.. తెలం గాణ రాష్ట్ర రాజకీయాల్లో పొంగులేటి ప్రస్థానం ఓ సంచనలం..అని కొణిజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గోసు మధు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుల్లో ఒకరైన కొణిజర్ల ఎంపీపీ తన రాజకీయ జీవితానికి సంబంధించి పలు అంశాలపై 'కెరటం న్యూస్' ప్రత్యేక ఇంటర్వ్యూలో కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తన అంతరంగాన్ని తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో గతంలో ఏనాడూ కనీవినీ ఎరుగని రీతిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణం ఓ ప్రభంజ నం అన్నారు. ఆయనలాంటి గొప్ప నాయకుని అనుచరునిగా పేరు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. కెరటం న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎంపీపీ మధు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

#### సాధారణ కార్యకర్త నుండి ఎంపీపీ వరకూ ఎదిగిన ప్రస్థానం..

కొణిజర్ల మండలంలోని మారుమూల ప్రాంతమైన కొండవనమాల గ్రామంలో గోసు బసవయ్య, లక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడైన గోసు మధు అంచెలంచెలుగా ఎదిగారు. తొలుత విద్యార్థి దశ నుండి చదువుతో పాటు (బికాం, బిఈడి) చదువు కొని కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆ పార్టీలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శిగా, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులుగా, గ్రామశాఖ అధ్యక్షు డిగా, వివిధ హోదాల్లో కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారు. ఉన్నత చదువులతో పాటు ప్రజాసేవ చేయాలనే మిగతా 2లో..





# శీనన్న మాటే శిరోధార్యం

(మొదటిపేజీ తరువాయి..)

లక్ష్యంతో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి పేద ప్రజల పక్షాన అనేక సమీక్షలపై పనిచేసి కొన్ని సందర్భాల్లో ఇబ్బందులను కూడా ఎదు ర్కొన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కెసిఆర్ సారథ్యంలో మాజీ పార్లమెం టు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన నాటి నుంచి పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్న విధానాన్ని చూసి కొండవన మాల గ్రామంలో 7వ వార్డు మెంబర్ గెలుపొంది సర్పంచ్ ఎన్నికల్లో ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.





## పొంగులేటి అండతో దక్కిన కీలక పదవి..

కొణిజర్ల మండలంలోని పెద్దమునగాల ఎంపీటీసీగా గెలుపొందిన గోసుమధుకు ఎంపీపీ పదవి దక్కడానికి అనేక అవరోధాలు ఎదురయ్యాయి. అయినా పొంగులేటి అండతో ఆ పదవిని దక్కించుకుని ప్రస్తుతం ఎంపీపీగా ప్రజలకు సేవ చేస్తున్నారు. ఎంపీపీ పదవి దక్కడానికి పెద్ద యుద్ధమే జరిగిందని చెప్పొచ్చు. ఉప సర్పంచ్‌గా ఉన్న ఆయనను పార్టీ ఇటీవల జగిగిన సానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద మునగాల ఎంపిటిసి సభ్యులుగా టిఆర్ఎస్ పార్టీ పక్షాన పోటీ చేసే అవకాశం లభించింది. ఎంపీపీ పదవికి ముందుగానే గోసు మధును టిఆర్ఎస్ పార్టీ ఎంపిపిగా ప్రకటించడంతో చాలా ప్రతిష్టాత్మకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటిని ఎదుర్కోవాల్సి వచ్చింది. మొత్తం 15 ఎంపిటిసిలకు గాను టిఆర్ఎస్ 6, కాంగ్రెస్ 6, ఇండిపెండెంట్లు స్వతంత్రులు ముగ్గురు గెలుపొందారు. దీంతో ఈ ఎన్నిక సందర్భంలో ఉత్కంఠత నెలకొంది, పార్టీకి ఆరు మాత్రమే రావడంతో ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. ఈనేపథ్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని టిఆర్ఎస్ పార్టీ ఎంపిపి స్థానాన్ని దక్కించుకున్నారు. ముఖ్యంగా ఇండిపెండెంట్లు టిఆర్ఎస్ మద్దతు ధారులు కావడం ఎంపిపి స్థానానికి వారు మద్దతు ప్రకటించడంతో ఎంపిపి స్థానం టిఆర్స్ దక్కించుకొంది. ఈ సందర్భంగా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో గోసు మధు కల సాకారం అయింది.

## శీనన్న మాటంటే శిరోధార్యం..

తొలి నుంచి పొంగులేటి అంటే ఎంతో అభిమానించే కొణిజర్ల ఎంపీపీ గోసుమధుకు పొంగులేటి మాటను శిరసా వహిస్తారు. పొంగులేటి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా తను ముందుకెళతారు. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పొంగులేటికి కీలక మంత్రి పదవులు దక్కడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జనవరి మొదటి రెండో వారాల్లో నామినేటెడ్ పదవుల పంపకానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లో కొణిజర్ల మండల పరిషత్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొదటి నుండి పొంగులేటి ముఖ్య అనుచరుడిగా ముద్రపడిన ఎంపీపీ గౌస్ మధుకు ఓదో ఒక పదవి లభించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయప డుతున్నారు. మొదట నుండి రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉంటూ ఆనాడు కష్టాల నుండి ఈనాడు సుఖాల వరకు కూడా ఆయనతోనే పయనమై నీతి నిజాయితీతో నిబద్ధతతో కంకణ బద్ధుడ్కె పని చేస్తున్న విధానానికి ఎంపీపీ మధుకు తమద్కెన శ్కెలిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద మంచి గుర్తింపు ఉంది. అందుకే నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని భావిస్తున్నారు.

## ఏ పదవి ఇచ్చినా పవిత్రంగా భావిస్తా..: ఎంపీపీ మధు

ఎంపీపీ పదవిని పక్కన పెట్టి ఒకానొక సందర్భంలో కష్టాల్లో ఉన్న పొంగిలేటి వెంటనే ఉండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయనతోపాటు పర్యటన చేసి ఆయన వెంట నడిచిన నాయకుడిగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపీపీ మధుకు మంచి గుర్తింపు లభించింది. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో పొంగిలేటి ముఖ్య అనుచరుడు కావటం కొనిజర్ల కీలక మండలం కావటం, బలమైన ఓటు బ్యాంకు, బలమైన అనుచరుగణం ఉన్న కాంగ్రెస్ క్యాడర్ ఉన్న మండలం కావడంతో ఎంపీపీ మధుకు నామినేటెడ్ పదవి కీలకమైంది వస్తుందని మండలంలో జోరుగా చర్చజరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఖమ్మం ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా జోరుగా నామినేటెడ్ పదవుల్లో అనేకమంది పొంగులేటి వర్గీల పేర్లు తెరమీదకి వస్తున్నాయి. దీంతోపాటు కొనిజర్ల మండల పరిషత్ అధ్యక్షులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా ఇటీవల జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో కొనిజర్ల మండలం నుండి అత్యధిక మెజార్టీ ఎమ్మెల్యే గెలుపుకు లభించటంతో ఈ మండలానికి చెందిన ఎంపీపీకి ముఖ్యంగా పొంగిలేటికి నమ్మిన బంటుగా ముఖ్య అనుచరుడుగా మంచి గుర్తింపు ఉన్న మధుకు నామినేటెడ్ పదవి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తనకు ఏ పదవి ఇచ్చానా మంత్రి శ్రీనివాసరెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తూ ఆ పదవిని పవిత్రంగా భావిస్తానని ఎంపీపీ గోసు మధు తెలిపారు.